

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 08-09-2026 | సంపుటి - 31 | సంచిక - 10 | రూ : 4 | పేజీలు: 8

# తెలంగాణకు చీకటి రోజు

## శాసనసభకు, స్పీకర్ స్థానానికి, రాష్ట్ర ప్రజలకు అవమానం

- ఎమ్మెల్సీ తాతా మధుతో కేసీఆర్ రాజీనామా చేయించి, క్షమాపణ చెప్పాలి
- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్
- ఎమ్మెల్సీ వ్యాఖ్యలను ఖండించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, భాజపా, మజ్లిస్, సీపీఐ సభ్యులు



హైదరాబాద్: స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై భారాస ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై శాసనసభ మండిపడింది. ఆయన మాటలు సభాపతి స్థానానికే కాక.. మొత్తం అసెంబ్లీకి, నాలుగు కోట్ల మంది ప్రజలకు అవమానకరమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇది తెలంగాణకు చీకటి రోజని వెల్లడించారు. స్పీకర్ మాతృమూర్తిని అవమానించడం బాధాకరమని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భావోద్వేగానికి గురైన స్పీకర్ ప్రసాద్‌కుమార్ కంటతడి పెట్టారు. అధికారపక్షానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు భాజపా, ఎంఐఎం, సీపీఐ సభ్యులు సైతం భారాస ఎమ్మెల్సీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ మధు స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోపాటు దుర్భాషలాడారని తెలుసుకొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రంగా స్పందించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్పీకర్‌కు, శాసనమండలి ఛైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో ఈ అంశంపై శాసనసభలో ప్రత్యేకంగా చర్చించారు. మంత్రులు శ్రీధర్‌బాబు, లక్ష్మణ్‌కుమార్, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీతక్కలు మాట్లాడుతూ.. తాతా మధు ఎమ్మెల్సీ సభ్యత్వం రద్దు చేయడంతోపాటు ఆయనపై ఎస్సీ,

తరువాయి 2లో



# తొలి రోజే రచ్చరచ్చ

- పోలీసులు, భారాస ప్రజాప్రతినిధుల మధ్య తోపులాట
- కంటతడి పెట్టిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి
- స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలతో దుమారం
- తీవ్ర భావోద్వేగానికి గురైన గడ్డం ప్రసాద్‌కుమార్

హైదరాబాద్ : అసెంబ్లీ సమావేశాల మొదటి రోజు సోమవారం సభ బయట, లోపలా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిరసనలు.. అరెస్టులు.. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీపై చర్యలకు డిమాండ్‌తో వాడీవేడిగా సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలుత ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు రాసిన నల్లరంగు టీ షర్టులు ధరించి భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శాసనసభలోకి రావడాన్ని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు, భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మధ్య

తరువాయి 2లో

## తెలంగాణలో.. డిగ్రీ, పీజీ కళాశాలల బంద్



- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ప్రైవేట్ కాలేజీల ఆందోళన
- మంగళవారం బంద్‌కు పిలుపునిచ్చిన డిగ్రీ, పీజీ కాలేజీల సంఘం
- వేల కోట్ల బకాయిలతో జీతాలు చెల్లించలేకపోతున్నామని యాజమాన్యాల ఆవేదన
- ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరిక

2లో

## నెల్లూరులో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు ఘనస్వాగతం

- స్వర్ణ భారత్ ట్రస్ట్ రజతోత్సవాలకు హాజరైన యూపీ సీఎం యోగి
- నెల్లూరులో ఘన స్వాగతం పలికిన మంత్రులు నారాయణ, సత్యకుమార్
- అక్షర విద్యాలయంలో నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని పరిశీలన
- శిక్షణ పొందుతున్న యువతతో ముఖాముఖి నిర్వహించిన ఆదిత్యానాథ్
- ట్రస్ట్ సేవలను, విద్యాసంస్థల నిర్వహణను ప్రశంసించిన యూపీ సీఎం



ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ సోమవారం నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేశారు. వెంకటాచలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ 25వ వార్షికోత్సవ (రజతోత్సవ) వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు

తరువాయి 2లో



## వైసీపీది ఉగ్రవాద రాజకీయం నిజాలతోనే సమాధానం

- రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి పడతామన్న సీఎం
- 'వాటర్ మ్యాన్'గా ఎకనామిక్ టైమ్స్ కథనంపై హర్షం
- సీఎంకు నేతల స్టాండింగ్ ఒవేషన్
- వైసీపీ ఫేక్ ప్రచారాన్ని ఫ్యాక్ట్‌తో తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలకు సముచిత గౌరవమని హామీ
- టీడీపీ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్.. పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం



## సిలిండర్ బుకింగ్‌పై కేంద్రం ఊరట..

2లో

- గ్రామీణ ప్రాంతాల్లోనూ 25 రోజులకే రీఫిల్ బుకింగ్
- పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు ఇక ఒకే నిబంధన
- వెంటనే అమల్లోకి రానున్న కొత్త విధానం
- 45 రోజుల గ్రామీణ నిబంధనకు కేంద్రం ముగింపు
- ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్‌కు ఆదేశాలు

## ఢిల్లీలో విషాదం.. తెరపైకి యూనివర్సిటీ హాస్టళ్ల కొరత



- 7 లక్షల మంది విద్యార్థులు ఉండగా, వేల మందికి మాత్రమే యూనివర్సిటీ హాస్టల్ గదులు
- వారం రోజుల్లో అన్ని పీజీ హాస్టళ్లను తనిఖీ చేయాలని హైకోర్టు ఆదేశం
- భద్రతపై ఆందోళనతో పీజీలు ఖాళీ చేస్తున్న విద్యార్థులు

2లో

## హర్మూజ్ జలసంధిలో మళ్లీ ఉద్రిక్తత.. భగ్గుమన్న చమురు ధరలు

- యూఎస్-ఇరాన్ నౌకలపై దాడులతో పెరిగిన ఆయిల్ ధరలు
- హర్మూజ్ జలసంధిలో భారీగా తగ్గిన నౌకల రాకపోకలు
- 97 డాలర్లకు చేరువలో బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ధర
- ఉత్పత్తి విధానంలో మార్పులు చేయని ఒపెక్ ప్లస్ దేశాలు
- చమురు సరఫరా అంతరాయాలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన



పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య నౌకలపై పరస్పర దాడులు జరగడంతో ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. అంతర్జాతీయ చమురు రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో చోటుచేసుకున్న ఈ పరిణామాలతో సరఫరాకు దీర్ఘకాలిక అంతరాయం కలుగుతుందన్న భయాలు మార్కెట్లను కుదిపేస్తున్నాయి. ఇరాన్ ఆయిల్ ట్యాంకర్లపై దాడులు చేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. దీనికి ప్రతిగా, ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నేవీ కూడా అమెరికా నౌకలతో

తరువాయి 2లో

# నెల్లూరులో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కు ఘనస్వాగతం

(మొదటిపేజీ తరువాయి)
ఆయన జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర మంత్రులు డాక్టర్ పొంగూరు నారాయణ, వై. సత్యకుమార్ సాదరంగా స్వాగతం పలికారు. అక్షర విద్యాలయం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో దిగిన యోగికి మంత్రులతో పాటు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుమార్తె, ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, కుమారుడు హర్షవర్ధన్, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం యోగి అక్షర విద్యాలయం ప్రాంగణంలో ఉన్న సోమా సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ నైపుణ్య శిక్షణ పొందుతున్న యువతీయువకులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. వారికి అందుతున్న సాంకేతిక శిక్షణ, భవిష్యత్ అవకాశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వర్ణ భారత్ ట్రస్ట్ అందిస్తున్న సేవలను, అక్షర విద్యాలయం ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి కల్పనకు చేస్తున్న కృషిని యోగి ఆదిత్యానాథ్ ప్రశంసించారు. ప్రాంగణంలో విద్యార్థులు నిర్వహించిన స్కేటింగ్ ప్రదర్శనను కూడా ఆయన ఆసక్తిగా తిలకించారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు స్ఫూర్తితో 2001లో ఏర్పాటైన స్వర్ణ భారత్ ట్రస్ట్, గ్రామీణ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ, ఆరోగ్య సేవలు అందిస్తూ 25 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ రజతోత్సవ వేడుకల్లో భాగంగా యోగి ఆదిత్యానాథ్ భోజనానంతరం ట్రస్ట్ ప్రాంగణానికి చేరుకుని, అక్కడ నిర్వహిస్తున్న ఇతర సేవా కార్యక్రమాలను పరిశీలిస్తారు. అనంతరం ప్రజా మందిరంలో జరిగే ప్రధాన సభలో ముఖ్య అతిథిగా ప్రసంగిస్తారు.




## తెలంగాణలో డిగ్రీ, పీజీ కళాశాలల బంద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణలోని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు మంగళవారం బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ మేరకు తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల సంఘం (టీపీడీఎంఏ) ఒక ప్రకటన విడుదల చేసింది. బంద్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల కార్యకలాపాలను నిలిపివేయనున్నట్లు యాజమాన్యాలు తెలిపాయి. పట్టణ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహిస్తామని, ప్రభుత్వం తమ డిమాండ్లపై తక్షణమే స్పందించకపోతే భవిష్యత్తులో నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించాయి. ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కళాశాలల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేశాయి. సిబ్బంది వేతనాలు, భవనాల అద్దెలు, విద్యుత్ బిల్లులు వంటి నిర్వహణ ఖర్చులు కూడా చెల్లించలేని దయనీయ స్థితిలో ఉన్నామని వాపోయాయి. ఫీజు బకాయిలు సుమారు రూ. 10,000 కోట్ల వరకు పేరుకుపోయాయని ఇటీవలి కథనాలు, రాజకీయ నేతల ప్రకటనలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికే ఆర్థిక ఒత్తిడిని తట్టుకోలేక రాష్ట్రంలో దాదాపు 310 ప్రైవేట్ కళాశాలలు మూతపడ్డాయని ప్రతిపక్ష నాయకులు పేర్కొన్నారు. ఈ సమస్యపై గతంలో ప్రైవేట్ విద్యాసంస్థలు పలుదఫాలుగా ఆందోళనలు చేపట్టినప్పటికీ, ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పష్టమైన హామీ లభించలేదని యాజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. తాజా

## తెలంగాణకు చీకటి రోజు

హైదరాబాద్: స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై భారాస ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై శాసనసభ మండిపడింది. ఆయన మాటలు సభాపతి స్థానానికే కాక.. మొత్తం అసెంబ్లీకి, నాలుగు కోట్ల మంది ప్రజలకు అవమానకరమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇది తెలంగాణకు చీకటి రోజని వెల్లడించారు. స్పీకర్ మాతృమూర్తిని అవమానించడం బాధాకరమని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భావోద్వేగానికి గురైన స్పీకర్ ప్రసాద్‌కుమార్ కంటతడి పెట్టారు. అధికారపక్షానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు భాజపా, ఎంఐఎం, సీపీఐ సభ్యులు సైతం భారాస ఎమ్మెల్సీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ మధు స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోపాటు దుర్భాషలాడారని తెలుసుకొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రంగా స్పందించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్పీకర్‌కు, శాసనమండలి ఛైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో ఈ అంశంపై శాసనసభలో ప్రత్యేకంగా చర్చించారు. మంత్రులు శ్రీధర్‌బాబు, లక్ష్మణ్‌కుమార్, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీతక్కలు మాట్లాడుతూ.. తాతా మధు ఎమ్మెల్సీ సభ్యత్వం రద్దు చేయడంతోపాటు ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. భారాస దళిత వ్యతిరేక పార్టీ అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ధ్వజమెత్తారు. భాజపా, మజ్లిస్ నేతలు సైతం తాతా మధుతో రాజీనామా చేయించాలని కోరారు.

**ఇది క్షమించరాని నేరం: సీఎం**

స్వతంత్ర భారతంలో ఒక సభాపతికి ఇలాంటి అవమానం ఎప్పుడూ జరగలేదని, ఇంత అభ్యంతరకర భాషను వాడటం ఎప్పుడూ చూడలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మధ్యాహ్నం జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. 'ఇలాంటి వ్యాఖ్యలను క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండవు. సభా సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉంది. సభలో ముఖ్యమంత్రైనా, శాసనసభ్యుడైనా స్పీకర్‌కు ఒకటే. అలాంటి వ్యక్తి

## వైసీపీది ఉగ్రవాద రాజకీయం.. నిజాలతోనే సమాధానం

రాష్ట్రంలోని పోలవరం సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ప్రతి ఎకరాకు నీరు అందించి తెలుగుతల్లికి జలహారతి పట్టడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సాగునీటి రంగంపై తాను చేస్తున్న కృషిని గుర్తిస్తూ ప్రతిష్టాత్మక 'ఎకనామిక్ టైమ్స్' పత్రిక తనను 'వాటర్ మ్యాన్'గా అభివర్ణించడం సంతోషంగా ఉందని అన్నారు. అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల 'లీడర్‌షిప్ కాన్‌క్లేవ్'లో ఆయన పార్టీ నేతలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సాగునీటి రంగంపై చంద్రబాబు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అభినందన తీర్మానం ప్రవేశపెట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీతో యువతకు ఉపాధి కల్పించిన చంద్రబాబు, ఇప్పుడు జల సంరక్షణతో 'వాటర్ మ్యాన్'గా మారారని కొనియాడారు. పట్టిసీమ, హంద్రీనీవా, వెలిగొండ, పోలవరం వంటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సీఎం బాటలు వేస్తున్నారని ఎకనామిక్ టైమ్స్ కథనాన్ని ఆయన ఉటంకించారు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తి చేసే లక్ష్యాన్ని కూడా ఆ పత్రిక ప్రశంసించిందని తెలిపారు. ఈ ప్రశంసల నేపథ్యంలో పార్టీ నేతలంతా ఏకతాటిపై నిలబడి చంద్రబాబుకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చి అభినందనలు తెలిపారు.

## హర్మూజ్ జలసంధిలో మళ్లీ ఉద్రిక్తత.. భగ్గుమన్న చమురు ధరలు

(మొదటిపేజీ తరువాయి)
పాటు, అనధికారిక మార్గాల్లో ప్రయాణిస్తున్న ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. ఈ పరిణామాలను విశ్లేషకులు 'ప్రధాన ఘర్షణ'గా అభివర్ణిస్తున్నారు. ఈ ఘర్షణల ప్రభావం హర్మూజ్ జలసంధిపై తీవ్రంగా పడింది. సాధారణంగా ప్రపంచ చమురు సరఫరాలో 20 శాతం ఈ మార్గం గుండానే జరుగుతుంది. ప్రస్తుతం ఇక్కడ నౌకల రాకపోకలు భారీగా పడిపోయాయి. గతంలో రోజుకు 100కు పైగా నౌకలు ప్రయాణించగా, ఇప్పుడు ఆ సంఖ్య కేవలం 10కి పరిమితమైంది. త్వరలో ఈ ప్రాంతంలో కొత్తగా 'రిస్ట్రిక్టెడ్ జోన్' ప్రకటించేందుకు ఇరాన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో, అంతర్జాతీయ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 0.54 శాతం పెరిగి 96.80 డాలర్లకు చేరుకుంది. అమెరికా బెంచ్‌మార్క్ డబ్ల్యూటీఐ క్రూడ్ ధర 0.72 శాతం పెరిగి 92.14 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. గత వారంలోనే ఈ ధరలు 810 శాతం వరకు పెరిగాయి. మరోవైపు, సెప్టెంబర్ 6న సమావేశమైన ఒపెక్ ప్లస్ దేశాలు అక్టోబర్ ఉత్పత్తి విధానంలో ఎలాంటి మార్పులు చేయకూడదని నిర్ణయించాయి. హర్మూజ్ జలసంధిలో సరఫరా అంతరాయాలు కొనసాగితే ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. 2026 చివరి వరకు ఎగుమతులు పరిమితంగానే ఉంటాయని, పూర్తిస్థాయి పునరుద్ధరణ 2027లోనే సాధ్యమవుతుందని కొన్ని సంస్థలు అంచనా వేశాయి. ఈ ఉద్రిక్తతలు ప్రపంచ ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. తదుపరి దాడులు, దౌత్యపరమైన చర్చలపైనే మార్కెట్ గమనం ఆధారపడి ఉంటుంది.

## తొలి రోజే రచ్చరచ్చ

(మొదటిపేజీ తరువాయి)
శాసనసభలోకి రావడాన్ని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు, భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మధ్య జరిగిన తోపులాట ఉద్రిక్తతకు దారితీసింది. తమ పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించారని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కంట తడిపెట్టారు. తనపై దురుసుగా వ్యవహరించారని మరో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. పోలీసుల దాడితో తనకు గాయాలయ్యాయని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొనగా, పోలీసులపై కేటీఆర్ దాడి చేశారని శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. తమను నల్ల టీషర్టులతో అనుమతించకపోతే వాటిని తీసేసి వెళ్తామంటూ బనియన్లతోనే హరీశ్‌రావు, మరి కొందరు లోపలకు దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో భారాస ప్రతినిధులను పోలీసులు అదుపులోకి తీసుకొని తెలంగాణభవన్‌లో వదిలిపెట్టారు. భారాస ప్రతినిధులకు, పోలీసులకు తోపులాట సందర్భంగా ఆ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. మధ్యాహ్నం నుంచి దీనిపై శాసనసభ ప్రత్యేకంగా సమావేశమైంది. ముఖ్యమంత్రితో సహా మంత్రులు, కాంగ్రెస్, భాజపా, ఎంఐఎం, సీపీఐ ఎమ్మెల్యేలు స్పీకర్‌పై తాతా మధు చేసిన వ్యాఖ్యలను ఖండించడంతోపాటు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చర్చ సందర్భంగా తీవ్ర భావోద్వేగానికి గురైన స్పీకర్ కంటతడి పెట్టారు. మరోవైపు ఉదయం సభ ప్రారంభమైనప్పటి నుంచి నిషేధిత భూముల జాబితాకు సంబంధించిన 22ఏపై చర్చకు పట్టుబట్టిన భాజపా సాయంత్రం వాకౌట్ చేసింది.

## ఢిల్లీలో విషాదం.. తెరపైకి యూనివర్సిటీ హాస్టళ్ల కొరత

దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం ఘోర ప్రమాదం సంభవించింది. విద్యార్థులు నివసించే ఐదంతస్తుల ప్రైవేట్ పేయింగ్ గెస్ట్ (పీజీ) వసతి గృహం కుప్పకూలిన ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సత్య నికేతన్ ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ విషాదం, ఢిల్లీ యూనివర్సిటీలో నెలకొన్న తీవ్రమైన హాస్టళ్ల కొరతను, విద్యార్థుల భద్రత అంశాలను మరోసారి తెరపైకి తెచ్చింది. యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌కు సమీపంలో ఉన్న ఈ భవనాన్ని "హాస్టల్ డేజ్" పేరుతో బాలుర వసతి గృహంగా నిర్వహిస్తున్నారు. పాత భవనంలో మరమ్మతులు చేపడుతుండగా ఈ ప్రమాదం జరిగింది. బేస్‌మెంట్‌లో నీరు నిలవడం, నిర్మాణ లోపాలు వంటివి ఈ దుర్ఘటనకు ప్రాథమిక కారణాలని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా, ఈ భవన విస్తరణకు ఎటువంటి అనుమతులు లేవని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) స్పష్టం చేసింది. ఈ ఘటనకు సంబంధించి భవన యజమానిని అరెస్ట్ చేయగా, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఐదుగురు మున్సిపల్ అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. ఢిల్లీ యూనివర్సిటీలో సుమారు 7 లక్షల మందికి పైగా విద్యార్థులు (ఓపెన్ మాధ్యమం విద్యార్థులతో కలిపి) విద్యనభ్యసిస్తున్నారు. 202425 అకడమిక్ సెషన్ కోసం నమోదైన విద్యార్థుల సంఖ్య 2.5 లక్షలు అని తెలుస్తోంది. అందుబాటులో ఉన్న హాస్టల్ గదుల సంఖ్య కేవలం 7,000 నుండి 8,000 మధ్యనే ఉంది. అంటే గణాంకాల ప్రకారం, రిజిస్టర్డ్ విద్యార్థుల్లో ప్రతి 31 మందిలో ఒకరికి మాత్రమే హాస్టల్ వసతి లభిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులు అనివార్యంగా ప్రమాదకరమైన, ఎటువంటి నియంత్రణ లేని ప్రైవేట్ పీజీలపై ఆధారపడాల్సి వస్తోంది. ఈ ఘటనపై సోమవారం స్పందించిన ఢిల్లీ హైకోర్టు, వారం రోజుల్లోగా నగరంలోని అన్ని పీజీలు, హాస్టళ్లలో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, భవన నిర్మాణ నిబంధనల అమలుపై నివేదిక సమర్పించాలని ఎంసీడీని ఆదేశించింది. మరోవైపు ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా నగరంలోని నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అన్ని ఐదంతస్తుల భవనాలను సీల్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రమాదంతో భయాందోళనలకు గురైన విద్యార్థులు ఆ

## తెలంగాణలో మళ్లీ వర్షాలు.. 20 జిల్లాలకు అలర్ట్ జారీ



తెలంగాణలో వర్షాలు మళ్లీ పుంజుకున్నాయి. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక ప్రకటన చేస్తూ.. రాజధాని సహా ఆరు జిల్లాలకు 'ఆరెంజ్ అలర్ట్', మరో 14 జిల్లాలకు 'యెల్లో అలర్ట్' జారీ చేసింది. వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. మేడ్చల్, నల్లగొండ, రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అదేవిధంగా ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక రాజధాని హైదరాబాద్‌లో మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. వర్షాలతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పలు చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ప్రమాదం ఉండటంతో యంత్రాంగం అప్రమత్తమై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతోంది.

## సిలిండర్ బుకింగ్‌పై కేంద్రం ఊరట..

వంట గ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇక గ్రామీణ ప్రాంతాల్లోనూ 25 రోజులకే ఎల్‌పీజీ సిలిండర్ రీఫిల్ బుక్ చేసుకోవచ్చు. ఇప్పటివరకు అక్కడ 45 రోజుల వ్యవధి ఉండేది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలన్నింటికీ ఇక 25 రోజుల నిబంధనే అమల్లో ఉంటుంది. ఈ మార్పును వెంటనే అమలు చేయాలని ప్రభుత్వ రంగ చమురు సంస్థలను కేంద్రం ఆదేశించింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్), భారత్ పెట్రోలియం (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్) ఈ నిబంధనను అమలు చేయనున్నాయి. రీఫిల్ బుకింగ్‌లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న తేడా ఇక ఉండదు. కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. ఎల్‌పీజీ సరఫరా పరిస్థితి



మెరుగుపడిందని తెలిపారు. రీఫిల్ బకాయిలు కూడా గణనీయంగా తగ్గాయని చెప్పారు. దీంతో 45 రోజుల నిబంధనను సడలించినట్లు పేర్కొన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎల్‌పీజీ సరఫరాపై ఒత్తిడి పెరిగింది. దీంతో డిమాండ్‌ను నియంత్రించేందుకు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల వ్యవధిని కేంద్రం తీసుకొచ్చింది. ఇప్పుడు పరిస్థితి మెరుగుపడటంతో ఆ పరిమితిని తొలగించింది.

# కుల సంఘం భూమి అన్యాయంగా పట్టా చేసుకున్నారని ఆరోపణ

*** ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన గుబ్బడి ముదిరాజ్ కులస్తులు**

హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గుబ్బడి గ్రామ ముదిరాజ్ కులస్తులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డీవోకు తమ గ్రామానికి సంబంధించిన ముదిరాజ్ కులస్తుల భూమి మాజీ కుల పెద్దమనిషి మెడ బోయిన రాజయ్య అనే వ్యక్తి 2018లో అక్రమంగా కులస్తుల ఆధీనంలో ఉన్న భూమిని ఆర్వార్లో పట్టా చేయించుకున్నాడని ముదిరాజ్ కులస్తులు ఆరోపిస్తున్నారు వివరాల్లోకి వెళితే గుబ్బడి ముదిరాజ్ కులస్తుల తాతల కాలం నుంచి 1983 వ సంవత్సరంలో ఆనాటి కొండా మాధవరెడ్డి తనకున్న 30ఎకరాల భూమిని వివిధ కుల సంఘాలకు రెండు ఎకరాలకు 3000 చొప్పున ఇవ్వడానికి సిద్ధమయ్యారు దానికి అంగీకరించిన ముదిరాజ్ కులస్తులు గోపు తిరుపతిరెడ్డి హరికృష్ణ రెడ్డిల వద్ద రెండేకరాలు పట్టా చేయించుకున్నారు వారితో పాటే మెడబోయిన రాజయ్య కూడా రెండు ఎకరాలనరా కొనుగోలు చేశాడు అయితే కొద్ది కాలం తర్వాత మెడబోయిన రాజయ్య గుబ్బడి ముదిరాజ్ కుల సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నుకోబడినాడు ఆ సమయంలో అనగా 2018 లో ఆర్ ఓ ఆర్ లో తన పట్టా చేయించుకునే క్రమంలో ముదిరాజ్ కులస్తుల రెండు ఎకరాలు కూడా అక్రమంగా పట్టా చేయించుకున్నాడని ముదిరాజ్ కులస్తులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గతంలో 2018లో పెద్దమనుషుల సమక్షంలో మీ భూమి మీకు ఇస్తానని చెప్పి ఇప్పుడు 2026లో దున్నుతున్న క్రమంలో కులస్తులు వెళ్లి అడగగా మీ ఇష్టం ఉన్నది చేసుకోండి కోర్టుకు వెళ్ళండి అని బెదిరిస్తున్నాడనిముదిరాజ్ కులస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు 180 మంది సభ్యులు ఉన్న ముదిరాజ్ కులస్తుల భూమిని అన్యాయంగా పట్టా చేసుకున్న మెడబోయిన రాజయ్య పై చట్టపరంగా చర్యలు తీసుకొని తిరిగి కుల సంఘానికి రిజిస్ట్రేషన్ చేయాలని పాత రిజిస్ట్రేషన్ రద్దుచేసి కుల సంఘం యొక్క భూమిని కాపాడాలని ఆర్డీఓ రామ్మూర్తి కి గుబ్బడి ముదిరాజ్ కులస్తులు వినతి పత్రం అందజేసి వారి ఆవేదన ను ఆర్డీవోకు వెళ్లబుచ్చుకున్నారు.



## రవాణా సౌకర్యం కల్పించాలని దివిస్ యాజమాన్యానికి వినతి



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగోజిగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరుతూ పాఠశాల ఉపాధ్యాయ బృందం సోమవారం దివిస్ ప్రతినిధికి వినతిపత్రం సమర్పించారు. లింగోజిగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో అధిక శాతం మంది పేద, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందినవారని పేర్కొన్నారు. గ్రామానికి పాఠశాల దూరంగా ఉండడంతో, రవాణా సౌకర్యం ఇబ్బందిగా మారిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా ప్రోత్సహించేందుకు దివిస్ పరిశ్రమ యాజమాన్యం సి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించాలని విన్నవించారు. తమ వినతిని దివిస్ చైర్మన్ మురళికి చేరవేయాలని ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో దివిస్ ప్రతినిధి గోపి, ప్రధానోపాధ్యాయుడు కోమటిరెడ్డి మాధవ రెడ్డి, అరుణ, పురుషోత్తమ చారి, విజయలక్ష్మి, రమేష్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం వైఫల్యంపై ఆర్డీవోకు వినతి



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: కాంగ్రెస్ ప్రభుత్వం 420హామీలు 6గ్యారంటీల కాంగ్రెస్ పాలన వైఫల్యంపై బీఆర్ఎస్ మండల, మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డికి సోమవారం వినతి పత్రం అందజేశారు. కేటీఆర్ ఆదేశాల మేరకు 1000రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన 420హామీలను 6గ్యారంటీల అమలుపై ప్రశ్నించారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అనంతరం ఆర్డిఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కాటి నిరంజన్ గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి, భార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాండూరి పరమేష్, మున్సిపల్ ఫ్లొర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్, కౌన్సిలర్లు గడ్డం ఇందిరా రాజారత్నం, ఊదరి యాదయ్య, మాజీ గ్రంథాలయం అధ్యక్షుడు ఉడుగు మల్లేష్ గౌడ్, బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు డిల్లీ మాధవరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు సుర్వి మల్లేష్ గౌడ్, నాయకులు అతహర్ పాషా, చెవగోని మహేష్ గౌడ్, ఎండీ మున్నా, మెట్టు మహేశ్వర్ రెడ్డి, బొమ్మగోని మల్లేష్ గౌడ్, ఎండీ ముషీర్ భాయ్, సంగిశెట్టి శివ, రఘు, ఎండీ అబ్బాస్, ఇమ్మడి ఈశ్వర్ గుప్త, ఎండీ అత్తు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో పొనుగోడు విద్యార్థుల సత్తా

*** ప్రాథమిక ఉపాధ్యాయుల చేయూత అభినందనీయం**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పొనుగోడులో నిర్వహించిన మండలస్థాయి క్రీడా పోటీల్లో పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్ 14, 17 బాలుర వాలీబాల్‌లో రెండు ప్రథమ బహుమతులు, బాలికల విభాగంలో రెండు ద్వితీయ బహుమతులు సాధించారు. అండర్ 17 బాలుర కబడ్డీలో ప్రథమ, బాలికల కబడ్డీలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. క్రీడా పోటీల నిర్వహణకు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆర్థిక సహకారం అందించడంపై అభినందనలు వెల్లువెత్తాయి. క్రీడా ఉపాధ్యాయుడు రాంప్రసాద్ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు చేస్తున్న కృషిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్సకుమారి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ పానుగోతు చత్రు నాయక్, కాంప్లెక్స్ హెచ్ఎం డి. నాగమణి, సర్పంచ్ కటకం వేణు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వచ్చేవరకు పోరాడుతాం

*** ఆటోనగర్ మెకానిక్ ల మహా ర్యాలీ, దీక్ష**



ప్రజాస్ఫూర్తి సూర్యాపేట:ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగా బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వెళ్లే వరకు ఆటోనగర్ మెకానిక్ సంఘం ఆధ్వర్యంలో తీవ్రంగా పోరాడతామని ఆ సంఘం అధ్యక్షులు రాందేని అదినారాయణ అన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలో సోమవారం 25వ రోజు కూర్చున్నారు. ఈ సందర్భంగా మానస నగర్ నుండి ఖమ్మం క్రాస్ రోడ్డు డిమార్ట్ రాఘవ ప్లాజా నల్లాల భావి ఈద్గా రోడ్డు మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బుల్లెట్ ట్రైన్ ఉద్యమం కు25 సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని అన్నారు. దీక్షలో ఆటోనగర్ మెకానిక్ అసోసియేషన్ నాయకులు ఆటోనగర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు రాందేని ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి గుగులోతు సోమ్లా నాయక్, దేశోజు యాదగిరి, ఎస్, కె సలీం, కడారి వెంకన్న, దీకొండ మల్లయ్య, ఎస్ కె, జానీ, చిలుకూరి శివాజీ, పామిశెట్టి బాలశౌరి, ఎస్ కె పెద్ద మస్తాన్, పందిరిపల్లి శ్రీనివాసరావు, కుంచారపు నాగిరెడ్డి, గంపల బాలయ్య, బి,సంపత్ కుమార్, బంధనాదం, రాజు, పరుచూరి చక్రవర్తి, టీవీఎస్ రమేష్, సతీష్, గుడిపూడి నాగరాజు, లక్ష్మణ్, చంద్రారెడ్డి, ఖాదర్, షేక్ ఖాజా మియా, దీక్షలో కూర్చున్నారు.

## వెయ్యి రోజుల పాలన.. పూర్తిగా విఫలం
## సంస్థాన్ నారాయణపురంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

*** మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం, ప్రజాస్ఫూర్తి: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెయ్యి రోజుల పాలనలో హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. సంస్థాన్ నారాయణ పురం మండల కేంద్రంలో వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో వైఫల్యాలపై సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో బైఠాయించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు అన్ని వర్గాల ప్రజలకు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వాటి అమలులో మాత్రం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు రైతు భరోసా మహిళలకు మహాలక్ష్మి పథకం నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి వంటి పథకాలు అటకెక్కాయని ఆరోపించారు. అధికారం చేపట్టిన 100రోజుల్లో అమలు చేస్తామన్న హామీలు, 1000రోజులు గడుస్తున్న అమలు కాకపోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమని దుయ్యబట్టారు. అన్ని వర్గాల ప్రజల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత మొదలైందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారం చేపట్టడం రాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం చస్తాన్ నారాయణపురం చౌరస్తా నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నర్సింహ్మా, జిల్లా నాయకుడు జక్కిడి ధన్వంత్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, నాయకులు అందోజు శంకరాచారి, సుర్వి యాదయ్య, అంతటి భాగ్యమ్మ, పానుగోతు పాండురంగాచారి, నలపరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి, భైంసా : జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అన్ని మండలాల ఎంపిడివోలతో సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, నిజమైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. గుర్తించిన లబ్ధిదారుల వివరాలు ఎంపీడీవోల లాగిన్ ల నుంచి పై స్థాయికి వెంట వెంటనే పంపాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లు త్వరిత గతిని పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలన్నారు. సాంకేతిక సమస్యలు ఏవైన ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తయ్యేలా చూడాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## త్రీ ఫేజ్ డీటీఆర్ కరెంట్ కష్టాలకు చెక్

*** మంత్రి పొన్నంకు కృతజ్ఞతలు సర్పంచ్ దాము, గ్రామస్తులు**



అక్కన్నపేట , ప్రజాస్ఫూర్తి : ఎస్సీ, వడ్డెర కాలనీల్లో మంచినీటి బోరుబావులకు సరైన కరెంటు సరాఫరా లేక ప్రజలకు సమయానికి నీళ్లు అందకుండా అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని సర్పంచ్ పాండ్రాల దాము రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి త్రీఫేజ్ సింగిల్ ఫేజ్ డిటిఆర్ లను మంజూరు చేయించారు. దీంతో విద్యుత్ అధికారులు సోమవారం స్తంభాలకు వీటిని బిగించి అందుబాటులోకి తీసుకురావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఏళ్లుగా మంచినీటి బోరు బావులకు సపరేట్ విద్యుత్ సరఫరా లేక రాత్రి, పగలు తేడా లేకుండా ఫీజు వైర్ కొట్టేయడంతో ట్రెంకు నీళ్లు రాక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆ ఇబ్బందులకు డిటిఆర్ తో చెక్ పడడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇవే కాకుండా గౌరవెల్లి గ్రామంలో ఉన్నటువంటి ఎస్టీ కాలనీలో మూడు విద్యుత్ స్తంభాలు కూడా బిగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాము మాట్లాడుతూ గౌరవెల్లి గ్రామం గత పాలకుల పాలనలో అభివృద్ధిలో చాలా వెనుకబడిపోయిందని, ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఒక్కొక్క పని చేసుకుంటూ ప్రజల అవసరాలను తీరుస్తున్నానని అన్నారు. గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటన్నింటినీ ఒక్కొక్కటిగా క్లియర్ చేస్తానని హామీ ఇచ్చారు. డిటిఆర్ మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆలస్యం చేయకుండా డీటీఆర్ బిగించిన విద్యుత్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## టైగర్ జోన్ రద్దు చేయాలిఏకో
## సెన్సిటివ్ జోన్ ఎత్తివేయాలని వినతి పత్రం అందజేత



ప్రజాస్ఫూర్తి , జన్నారం : టైగర్ జోన్ ను వెంటనే రద్దు చేసి, ఏకో సెన్సిటివ్ జోన్ ను పూర్తిగా ఎత్తివేయాలని కోరుతూ సోమవారం రోజున సామాజిక పోరాట సమితి ఆధ్వర్యంలో అటవీ డివిజనల్ అధికారి రామ్మోహన్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2012 సంవత్సరం నుండి కవ్వాల్ అడవులలో పులి జాడ లేకపోయినా, టైగర్ జోన్ ఏర్పాటు చేసిన నాటి నుండి తాము పలు రకాల ఆంక్షలతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ విషయాన్ని 2012 నుండే ఎన్ టి సి ఏ కి , అటవీ శాఖకు తెలిసిన విషయమేనని అన్నారు. కవ్వాల్ అభయారణ్యం అంతా టేకు మరియు ఇతర వృక్షాలతో నిండి వాతావరణం వేడెక్కి, నీటి సౌకర్యం లేకపోవడంతో పులులకు ఆవాసయోగ్యం కాదన్నది అందరికీ తెలిసిన విషయమేనని అన్నారు.కావున టైగర్ జోన్ ను 2047 వరకు పొడిగించకుండా, వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 లోని సెక్షన్ 38 W (2) ప్రకారం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వెంటనే టైగర్ జోన్ ను రద్దు చేసి,ఏకో సెన్సిటివ్ జోన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందచేసిన వారిలో సామాజిక పోరాట సమితి కన్వీనర్ శ్రీరాముల భూమా చారి, గోలి చందు, కొండపల్లి మహేష్ లు ఉన్నారు వినతిపత్రాన్ని ఎఫ్ డి ఓ కార్యాలయ డెస్పాచ్ క్లర్క్ స్వీకరించారు.

## శ్రీ దుర్గా మాత కు పుస్తె, మట్టెలు నూతన వస్త్రములు సమర్పణ



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేటలోని శాంతినగర్ లో నూతన దేవాలయం లో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారల విగ్రహాలు స్థాపన జరిగిన సందర్భంగా సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త, విజయలక్ష్మి దంపతులు శ్రీ దుర్గా మాత అమ్మ వారికి పుస్తె మట్టెలు స్వామి వారికి, అమ్మ వారికి నూతన పట్టు వస్త్రములు సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ మెంబర్ గుండా రమేష్ మాట్లాడుతూ మేము కోరగానే అమ్మ వారికి పుస్తె, మట్టెలు, నూతన వస్త్రములు అందచేసినందుకు దయాకర్ గుప్త, విజయలక్ష్మి దంపతులకు ధన్యవాదములు తెలిపారు. సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త మాట్లాడుతూ సదాచార్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఇప్పటి వరకు 99 మంది నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయిల వివాహానికి పుస్తె, మట్టెలు, నూతన వస్త్రములు అందచేసినట్లు తెలిపారు . సూర్యాపేట లో ఈరోజు వరకు 100 పుస్తె, మట్టెలను అందించినట్లు తెలిపారు. ఇందులో ఒక్క సూర్యాపేట లోనే 74 పుస్తె, మట్టెలను అందించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయ కమిటీ మెంబర్ ఉప్పల గురునాధం, మంచాల రంగయ్య, గుండా రమేష్, దేవాలయ కమిటి మెంబర్లు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణంలోని తాళ్లగడ్డలో నూతనంగా ఏర్పాటు చేసిన స్మాష్ కేఫ్ ను సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఫ్ నిర్వాహకులు 5వ వార్డ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మద్దెబోయిన తిరుమలేశ్, తనయుడు సాయిరాంలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ, మెరుగైన సేవలు అందించి వారి విశ్వాసాన్ని, మన్ననలను పొందాలని ఆకాంక్షించారు.ప్రస్తుత పోటీ వాతావరణంలో నాణ్యత, పరిశుభ్రత, మంచి రుచితో పాటు వినియోగ దారులకు సంతృప్తికరమైన సేవలు అందించడం ద్వారా స్మాష్ కేఫ్ మంచి ఆదరణ పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, అంజద్ ఆలి, మద్దెబోయిన శ్రీనివాస్ యాదవ్, తన్నీరు వెంకన్న,పఠాన్ నబీ ఖాన్, నల్లబోతు నాగరాజు ,శ్రీనాధ్, ఐత గాని మేఘన, శ్రీనాథ్, వంశీ, లోకేష్, భోజేష్, విక్రమ్, రాకేష్, హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా కొలువుదీరిన కనకదుర్గమ్మ



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణ పరిధిలోని శాంతినగర్ లో శ్రీ దుర్గా మల్లేశ్వర దేవాలయం లో కనకదుర్గ, మైసమ్మ, పరమశివుడు విగ్రహాల ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. శ్రీ లక్ష్మీనరసింహ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఉప్పల గురునాథం అధ్యక్షతన చివరి రోజు ముగింపు రోజు ఉత్సవాలలో భాగంగా హోమములు, పూర్ణాహుతి, మంత్రస్థాపన, తధ్యారాధన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూడవరోజు ప్రతిష్టాపన మహోత్సవంలో రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ పి అలేఖ్య మంజుల ముఖ్యఅతిథిగా హాజరై ఏర్పాట్లపై ఆలయ కమిటీని అభినందించారు. సూర్యాపేటలో ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపొందించడంలో హైందవ పాత్ర ప్రధానమైనదని వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా ఈగ దయాకర్ గుప్తా, పెద్దిరెడ్డి గణేష్, తోట శ్యాం ప్రసాద్, బెలిదే శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు గజ్జల రవీందర్, తల్లాడ వెంకటేశ్వర్లు, గుండా రమేష్, మంచాల అంబరీష, రంగయ్య, నూనె యుగంధర్, కర్నాటి మధు, వీర్లపాటి వెంకటేశ్వర్లు ఏర్పాట్లు పర్యవేక్షించగా, వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమాలకు హాజరై కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని తరించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టు అప్రజాస్వామికం

* **అసెంబ్లీ ఘటనలకు నిరసనగా గరిడేపల్లిలో బీఆర్ఎస్ రాస్తారోకో**
* **హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: అసెంబ్లీ ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గరిడేపల్లిలో జాతీయ రహదారిపై సోమవారం పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల కూడా పోలీసులు అసభ్యంగా ప్రవర్తించారని, మహిళా ఎమ్మెల్యేల చీరలు లాగడం, జుట్టు పట్టుకోవడం వంటి సంఘటనలపై ఆయన మండిపడ్డారు .బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డిలపై కూడా పోలీసులు దాడి చేసి గాయపరిచారని ఆరోపించారు. అసెంబ్లీలో జరిగిన పరిణామాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉన్నాయని ఇది అసెంబ్లీనా లేక కౌరవ సభనా అని ఆయన ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వీరం రెడ్డి చంబిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, కీత రామారావు, సర్పంచులు బోధ సైదిరెడ్డి, బచ్చలకూరి శీను, మాలోతు సుధాకర్, సుధా నాగరాజు, మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న కర్నాటి నాగిరెడ్డి, మేళ్లచెరువు వెంకటరమణ, వెంకట్‌రెడ్డి, గాలి రామకృష్ణ, మన్సూర్ అలీ, పెండెం వీరయ్య, పెండెం ధనయ్యగౌడ్, పిడమర్తి అంజి, కానుగు నగేష్, పెండెం సుందరయ్య, పెండెం వినోద్, పెండెం వెంకటరమణ, ప్రధాని సైదులు, ధరావత్ నారాయణ, మామిడి వెంకటేశ్వర్లు, అత్తి మధు, గుగులోతు రాంబాబు, తెలపాటి నరేష్, కేశగాని నాగయ్య, దొంతగాని రాంబాబు, బెక్కం విజయ్‌కుమార్, జయరాజు, గుండెపంగి శీను, ఏవీ రెడ్డి పిట్ట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 97 రద్దు కోరుతూ పోస్ట్ కార్డుల వినతి



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో జీవో నెంబర్ 97 రద్దు కోరుతూ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్ , ఉపాధ్యక్షుడు కొరిమి సంజయ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ద్వారా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ కు వినతినీ తెలియజేస్తున్నారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్ బి టెట్ బోర్డును యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో అనుసంధానం చేయడం వల్ల విద్యార్థులకు ప్రభుత్వ విద్య దూరమై కార్పొరేటీకరణ అవుతుంది దీనివల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితులు భవిష్యత్తులో భవిష్యత్తులో ఉంటాయని , ఎప్పటి లాగానే పాలిటెక్నిక్ విద్యను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు . డిప్లమా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు తగ్గుతాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ జీవో నెంబర్ 97 ను రద్దు చేయాలని వారు కోరారు. పాలిటెక్నిక్ కమిటీ సభ్యులు సలిగంటి జయదీప్ , యశ్వంత్ , ప్రియాన్షి , సాయి , చరణ్ ,తదితరులు పాల్గొన్నారు .

## ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు

* **పద్మారం, జాకారం, ముష్టిపల్లి తండాలో గృహప్రవేశ కార్యక్రమాలు**



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : పద్మారం, జాకారం, ముష్టిపల్లి తండా గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్. చంద్రశేఖర్ పాల్గొన్నారు. కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశం చేసిన కుటుంబాలను ఆయన అభినందించి, వారి నూతన జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచులు బందయ్య, నీలయ్య, సనా సలీం, చందు నాయక్, మాజీ సర్పంచులు నరసింహులు, యాదయ్య, మాజీ ఎంపీటీసీ గోబ్రే నాయక్, కిసాన్ సెల్ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, అధ్యక్షులు రజిత, వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర్, నాయకులు యాదయ్య, రాజేష్, మంగే నాయక్, నరేందర్, మాజీ సర్పంచ్ తనయుడు సలీం, ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, సర్పంచ్ సనా హర్షద్ తదితరులు పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జాప్యం లేకుండా సమస్యలు పరిష్కరించాలి

* **ఎస్పీ శ్రీనివాస రావు**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా:ప్రజావాణిలో అందే ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, పోలీసు అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, వేధింపులు తదితర అంశాలపై అందిన ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయరాదని స్పష్టం చేశారు. విచారణ పురోగతిని ఫిర్యాదుదారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యమని, సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు.

## లక్షట్ పేట సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాస్ఫూర్తి , జన్నారం : లక్షట్ పేట సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ ను సభ్యుల సమక్షంలో సోమవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా చెట్ల రమేష్, సిటీ కేబుల్)నూతి సంతోష్ బిసిఎన్ లు ఉపాధ్యక్షులుగా కందుల రమేష్ 10టీవీ,కొండపల్లి ప్రశాంత్ టీ న్యూస్.జాయింట్ సెక్రెటరీ నూతి అనిల్. కందుల సతీష్ , క్యాషియర్ గా పారవెల్లి శ్రీనివాస్. ముఖ్య సలహాదారులుగా వై శ్రీనివాస్, ఆకుల కిరణ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మాట్లాడుతూ లక్షట్ పేట సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అభివృద్ధికి ముందుంటానని పాత్రికేయుల సమస్యలు ఏవి వచ్చిన పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని అదేవిధంగా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను పాత్రికేయుల అందేలా చూస్తానని తెలిపారు.

## వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

* **జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**




ప్రజా స్ఫూర్తి, భైంసా : రానున్న వినాయక ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న వినాయక ఉత్సవాల నిర్వహణపై పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మతాల పండుగలు సహోదర భావంతో, కలిసి మెలసి జరుపుకోవాలన్నారు. వినాయక ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గణేష్ ఉత్సవాలు మొత్తం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. అలాగే వినాయక నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేసి శోభాయాత్రకు అనుకూలంగా మారుస్తామని వివరించారు. వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా పూర్తయ్యేందుకు నిర్వాహకులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ జిల్లాలో గణేష్ ఉత్సవాలు మొత్తం ప్రశాంతంగా పూర్తయ్యేలా పోలీసు శాఖ తరుపున తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వేడుకలకు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంబంధిత అధికార యంత్రాంగంతో పోలీసు శాఖ సమన్వయంతో పని చేసి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వినాయక ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేలా చూస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఎస్పీ శ్రీనివాస్, ఆర్డీఓ దేవీదాస్, శాంతి కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై కలెక్టరేట్ ఎదుట బిఆర్ఎస్ నిరసన




ప్రజాస్ఫూర్తి , నల్లగొండ : కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై ఆరవ రోజు బీఆర్ఎస్ నల్గొండ ఇంచార్జ్ కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జెపి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి తో కలిసిసుమారు 300మందిపైగా పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి... గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు జరపాలన్నారు. 420 హామీలను పరిష్కరించాలని వెయ్యి రోజుల పాలన ముగిసినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తుందనివెంటనే అన్ని హామీలను అమలు చేయాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో ప్రజా ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.అంతకు ముందు కలెక్టర్ కార్యాలయం ముందు..అసంబ్లీ ముందు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవడం.. హరీష్ రావు పై,మహిళా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పై పోలీసుల దాష్టికం పై పెద్ద ఎత్తుననిరసన వ్యక్తం చేస్తూప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. కంచర్ల భూపాల్ రెడ్డి బండా నరేందర్ రెడ్డి సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి దాడిచేసి గాయపరచడంపై తీవ్రంగా ఖండించారు, కాంగ్రెస్ పార్టీకి పోగాలం దాపురించిందని అందుకే ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తూ రాక్షస రాజ్యాన్ని తలపిస్తున్నారని అన్నారు. ఏఎంసి మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి,రెగట్టే మల్లిఖార్జున రెడ్డి నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ మైనం శ్రీనివాస్, జమాల్ ఖాద్రి, నగర పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మారగోని గణేష్ బాణావత్ దీప్లా, గోపగోని స్వాతి రాజశేఖర్,దొడ్డి రమేష్ పెరిక యాదయ్య పేర్ల అశోక్ రత్నగిరి శ్రీనివాస్ కుందూరి ప్రవీణ్ రెడ్డి మాజీ ఎంపీపీ బొజ్జ వెంకన్న, రావుల శ్రీనివాసరెడ్డి, పల్లె రంజిత్, పిన్నపు రెడ్డి మధుసూదన్ రెడ్డి, పెరిక కరణ్ జయరాజ్ గంజి రాజేందర్,మాతంగి అమర్ దండంపెల్లి సత్తయ్య, రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఓటర్ల జాబితాపై నిర్లక్ష్యం వద్దు

* **ఎన్నికల విధుల్లో జవాబుదారీతనంతో పనిచేయాలి**
* **అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశం**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): ఎన్నికల విధులు, ఓటర్ల జాబితా నిర్వహణలో అధికారులు పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో నిర్లక్ష్యం, అలసత్వాన్ని ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఆర్డీవోలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఓటర్ల మ్యాపింగ్, అనామలీ ఓటర్లకు నోటీసుల జారీ, తదితర అంశాలపై సమీక్షించారు. నియోజకవర్గ స్థాయిలో పనిచేస్తున్న డేటా ఆపరేటర్ల పనితీరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సీఈవో సూచించారు. కలెక్టర్, ఈఆర్వో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈఆర్వోలు అధికారిక ఫోన్ నంబర్ల ద్వారా ప్రజలకు నేరుగా స్పందించాలని, ఎన్నికల సంబంధిత సమాచార మార్పిడిలో ఎలాంటి లోపాలకు తావివ్వకూడదని ఆదేశించారు.

* **పరిశీలన తర్వాతే అప్‌లోడ్ చేయాలి**

బీఎల్వోలు సమర్పించే పత్రాలను సూపర్‌వైజర్లు, ఏఈఆర్వోలు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే సిస్టమ్‌లో అప్‌లోడ్ చేయాలని సుదర్శన్‌రెడ్డి సూచించారు. తప్పుడు, అసంపూర్ణ సమాచారం అప్‌లోడ్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఓటర్ల జాబితాలో గుర్తించిన అనామలీలు, మ్యాపింగ్ వివరాలను సంబంధిత ఈఆర్వో, జిల్లా ఎన్నికల అధికారి వెబ్‌సైట్లలో పారదర్శకంగా వెల్లడించాలని ఆదేశించారు.

* **మూడు రోజుల్లో నోటీసుల పంపిణీ**

వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్‌శర్మ జిల్లాలో నోటీసుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటివరకు 32,636 నోటీసులు జనరేట్ చేసినట్లు వెల్లడించారు. ప్రారంభ దశలో కొంత మందకొడిగా సాగిన పంపిణీ ప్రస్తుతం వేగం పుంజుకుందని, ఒక్కరోజులో సుమారు 2,600 నోటీసులు పంపిణీ చేసినట్లు చెప్పారు.ఇంకా 21,894 నోటీసులు పంపిణీ చేయాల్సి ఉందని, వీటిని రాబోయే మూడు రోజుల్లో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒక్క నోటీసు కూడా పెండింగ్‌లో లేకుండా సంబంధిత వ్యక్తులకు చేరేలా తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని వివరించారు. ప్రతిరోజూ నోటీసుల పంపిణీ పురోగతిపై సమీక్ష నిర్వహిస్తూ, మిగిలిన నోటీసుల వివరాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం, జవాబుదారీతనంతో అధికారులు విధులు నిర్వహించాలని రాహుల్‌శర్మ స్పష్టం చేశారు.సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీవో హరికృష్ణ, భూపాలపల్లి తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, డీటీ అబ్బాస్, ఈడీఎం శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ నోటీసుల ప్రక్రియలో వేగం పెంచాలి

* **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**




ప్రజా స్ఫూర్తి, భైంసా : ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) నోటీసుల ప్రక్రియలో వేగం పెంచాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సిఈఓ సుదర్శన్ రెడ్డి, సోమవారం సాయంత్రం ఎస్ఐఆర్ నోటీసుల ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సిఈఓ జిల్లాల వారీగా పూర్తి చేసిన నోటీసుల జారీ, ఇంకా పెండింగ్ ఉన్న నోటీసులు, హియరింగ్ నిర్వహణ వివరాలు కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియ మొత్తాన్ని గడువులోగా పూర్తి చేయాలన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ నోటీసులు, హియరింగ్ ప్రక్రియను ఉన్నతాధికారులకు వివరించారు. ప్రక్రియను వేగవంతంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామన్నారు. వివిధ రకముల ఫారముల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని వివరించారు.ఈ వీసీలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీవో దేవీదాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**కలెక్టరేట్‌లో ప్రజలతో కలిసి బీఆర్ఎస్ నిరసన**

**పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల కోసం వినతులు**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన '1000 రోజుల దగా పాలనపై సమరభేరి' కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ కలెక్టర్‌కు పలువురు వినతిపత్రాలు సమర్పించారు. వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. అర్హత ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాని పేద కుటుంబాల నుంచి దరఖాస్తులు స్వీకరించి అధికారులకు అందజేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తమ సమస్యలపై వినతిపత్రాలు అందించేందుకు కలెక్టరేట్‌కు తరలిరావడంతో కార్యాలయ ప్రాంగణం కిక్కిరిసింది. సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వారు అధికారులను కోరారు.

## ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక



ప్రజాస్ఫూర్తి , జన్నారం : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, జిల్లా ఇన్చార్జ్ లింగంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జన్నారం మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా గొనె ప్రభాకర్ మాదిగ,అధికార ప్రతినిధిగా కొండుకూరి ప్రశాంత్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా దుమల్ల ప్రవీణ్ మాదిగ,ఉపాధ్యక్షులుగా ఉపారపు శేఖర్ మాదిగలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి కొండుకూరి ప్రభుదాస్ మాదిగ, జిల్లా నాయకులు మామిడిపెల్లి ఇందయ్య మాదిగ, దుమల్ల రమేష్ మాదిగ, సత్యనారాయణ మాదిగ, మంద రాజేష్ మాదిగ, దుమల్ల ఎల్లయ్య మాదిగ,కత్తెర పాక రాజేష్‌మాదిగ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికైన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏఎన్ఎం పోస్టుల్లో అవకాశం కల్పించాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : ఎం.పీ.హెచ్.డబ్ల్యూ.(ఎఫ్) కోర్సు, శిక్షణ పూర్తి చేసి పదేళ్లకు పైగా ఏఎన్ఎం ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న తమకు ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టుల్లో అవకాశం కల్పించాలని భూపాలపల్లి పీహెచ్సీ పరిధిలోని ఆశా వర్కర్లు డీఎంహెచ్ఓను కోరారు. ఈ మేరకు సోమవారం డీఎంహెచ్ఓకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం భర్తీ చేస్తున్న ఎం.పీ.హెచ్.డబ్ల్యూ.(ఎఫ్) శాశ్వత పోస్టులకు తాము దరఖాస్తు చేసుకుని సీబీటీ పరీక్షలో మంచి మార్కులు సాధించినప్పటికీ అనుభవం లేకపోవడంతో ఉద్యోగం పొందలేకపోయామని తెలిపారు. ఎం.పీ.హెచ్.డబ్ల్యూ.(ఎఫ్) విద్యార్హత, శిక్షణ కలిగిన తమకు ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టుల్లో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే అవకాశం కల్పించడంతో పాటు తాము చదివిన విద్యకు సార్థకత చేకూర్చాలని కోరారు.

# ఎస్ ఆర్ హాస్పిటల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ పట్టణంలోని హరికిషన్ మిల్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్,మాజీ జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు, గుగులోత్ శ్రీరామ్ నాయక్, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి,యాళ్ల మురళీధర్ రెడ్డి, మూల మధుకర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు చంద్రశేఖర్, బాలు నాయక్, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్లపై సందేహాల నివృత్తికి హెల్ప్డెస్క్

* **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

జనగామ, ప్రజాస్ఫూర్తి : చేయూత సామాజిక భద్రత పింఛన్లకు సంబంధించి దరఖాస్తుదారులు, అర్హత ఉన్న లబ్ధిదారుల సందేహాల నివృత్తి కోసం జిల్లా కలెక్టరేట్ లోని డీఆర్డీఏ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం తెలిపారు. పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే వారు అర్హత, దరఖాస్తు ప్రక్రియ తదితర అంశాలపై సందేహాలను హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. సెప్టెంబర్ 15, 2026 దరఖాస్తులకు చివరి తేదీ అని స్పష్టం చేశారు. పింఛన్లకు సంబంధించిన సమాచారం కోసం మధ్యవర్తులను ఆశ్రయించకుండా అధికారిక మార్గాల ద్వారా వివరాలు తెలుసుకోవాలని కోరారు. హెల్ప్ డెస్క్ ఫోన్: 90000 19677 సేవలు ఉదయం 10 నుంచి సాయంత్రం 5:30 వరకు హెల్ప్ డెస్క్ సేవలు సెప్టెంబర్ 15 వరకు కొనసాగుతాయని తెలిపిన కలెక్టర్.

# పాఠశాలల భద్రతకు అత్యంత ప్రాధాన్యత

: **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

జనగామ,ప్రజాస్ఫూర్తి : జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, కేజీబీవీ, మోడల్, రెసిడెన్షియల్ తదితర పాఠశాలల్లో, స్కూల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ ప్లాన్ (ఎస్డిఎంపీ) ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్,జిల్లా విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ ఛైర్మన్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మిషన్ శిఖరం (పీజీఐడి 2.0)లో భాగంగా జిల్లాలోని 771 పాఠశాలల్లో సెప్టెంబర్ 12 సాయంత్రం 5 గంటల్లోగా 100 శాతం ఎస్డిఎంపీ పూర్తి చేసి, హార్డ్ కాపీలను ఎంఈఓల ద్వారా సమర్పించడంతో పాటు యూడైస్ లో వివరాలను అప్ డేట్ చేయాలని సూచించారు. పాఠశాలల భద్రత, విద్యార్థుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి పాఠశాలలో ఎస్డిఎంసీ తో పాటు ఏడు టాస్క్ ఫోర్సులు ఏర్పాటు చేసి, హజార్డ్ హంట్, ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్, సెర్చ్ అండ్ రెస్క్యూ, తరలింపు, ట్రాన్స్ పోర్ట్ సేఫ్టీ తదితర అంశాలపై చర్యలు చేపట్టాలన్నారు. భవనాల్లో పగుళ్లు, పైకప్పు సమస్యలు, వాలిన గోడలు వంటి ప్రమాదకర పరిస్థితులు గుర్తిస్తే వెంటనే అధికారులకు నివేదించి, భద్రతా ధ్రువీకరణ వచ్చే వరకు ఆ ప్రాంతాలను వినియోగించరాదని ఆదేశించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు విపత్తులపై అవగాహన కల్పించడంతో పాటు భూకంపం, అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్స్ నిర్వహించాలని సూచించారు. సెప్టెంబర్ 8 నుంచి 11 వరకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, హజార్డ్ హంట్, అవగాహన కార్యక్రమాలు, మాక్ డ్రిల్స్, ఎస్డిఎంసీ /ఎస్ఎంసీ ఆమోద ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతి ఎంఈఓ రోజుకు కనీసం ఐదు పాఠశాలలను, ప్రైవేట్, రెసిడెన్షియల్ పాఠశాలలను కూడా సందర్శించి ఎస్డిఎంపీ అమలును పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల భద్రత కోసం పోలీస్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, విద్యుత్,ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# ప్రజావాణిలో బిఆర్ఎస్ నాయకుల వినతి

ప్రజాస్ఫూర్తి: శ్రీరంగాపురం, వనపర్తి జిల్లా : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్.వెంకటస్వామి, సీనియర్ నాయకులు ఆర్.పృథ్వీరాజు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా ఎంపీఓ రాజు కు వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన 6 గ్యారంటీలు, 420 హామీలు, వివిధ వర్గాలకు ప్రకటించిన డిక్లరేషన్లను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రుణమాఫీకి అర్హులైన రైతులందరికీ పూర్తి రుణమాఫీ చేయాలని, రైతుబీమా పథకాన్ని కొనసాగించాలని కోరారు. యూరియా కొరత లేకుండా రైతులకు అవసరమైన ఎరువులను



అందుబాటులో ఉంచడంతో పాటు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించే హామీని అమలు చేయాలని కోరారు.చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని, పింఛన్లు, డిక్లరేషన్లను అమలు చేయాలని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులకు హామీ ఇచ్చిన రూ.4 వేల పింఛన్‌ను అమలు చేయాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకపోతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్.వెంకటస్వామి, బిఆర్ఎస్ నాయకులు ఆర్.పృథ్వీరాజు, జగన్నాథం నాయుడు, శంకర్ గౌడ్, ఆరీఫ్, రాధాకృష్ణ, సత్యం యాదవ్, చీర్ల శివసాగర్, మహేశ్వర్ రెడ్డి, షఫీ, గౌడ నాయక్, జలీల్, పార్వతాలు, కృష్ణయ్య, రాజు, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యాశాఖను 'శక్తి'లో విలీనం చేయడం దుర్మార్గం

* **సాంకేతిక విద్యాశాఖ స్వయం ప్రతిపత్తిని కాపాడాలి**
* **కాలేజీని బాయ్ కట్ చేసిన విద్యార్థిని విద్యార్థులు**



ప్రజాస్ఫూర్తి , షాద్ నగర్ : సాంకేతిక విద్యాశాఖను 'శక్తి'లో విలీనం చేయాలనే నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సాంకేతిక విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతిక విద్యకు ప్రత్యేకమైన స్వభావం, అవసరాలు, విద్యా ప్రమాణాలు ఉన్నాయని, అలాంటి విభాగాన్ని మరో వ్యవస్థలో విలీనం చేయడం వల్ల సాంకేతిక విద్యాశాఖ స్వయం ప్రతిపత్తి దెబ్బతినే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సాంకేతిక విద్య అభివృద్ధికి ప్రత్యేక విధానాలు, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన విద్యా విధానం ఎంతో అవసరమని తెలిపారు. సాంకేతిక విద్యాశాఖ స్వతంత్రంగా కొనసాగితేనే వేలాది మంది విద్యార్థులకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యం లభిస్తుందని పేర్కొన్నారు.'శక్తి' పేరుతో మా హక్కులను హరించవద్దని, సాంకేతిక విద్యాశాఖ స్వయం ప్రతిపత్తిని యథావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఏకపక్షంగా విలీనం చేయడం వల్ల విద్యార్థుల ప్రయోజనాలు, అధ్యాపకులు-ఉద్యోగుల హక్కులు, సాంకేతిక విద్యా రంగ భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.మాకు సాంకేతిక విద్య అభివృద్ధి కావాలి... కానీ విలీనం మాత్రం వద్దు అని స్పష్టం చేశారు. సాంకేతిక విద్యను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విలీన నిర్ణయాన్ని వెంటనే పునఃపరిశీలించాలని కోరారు. వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ అంశంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సాంకేతిక విద్యాశాఖ స్వయం ప్రతిపత్తిని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. సాంకేతిక విద్య అభివృద్ధి కోసం తమ పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే అన్ని వర్గాలను కలుపుకుని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వద్దు

* **జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి, భైంసా: ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఒక సమస్య పరిష్కారానికి ఒకటి కంటే ఎక్కువ శాఖల ప్రమేయం ఉన్నప్పుడు ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలు తదితర అంశాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు అందాయి. ప్రతి అర్జీని పరిశీలించి, అర్హత, నిబంధనల మేరకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ అధికారుల ప్రధాన బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డి.ఆర్.ఓ. రాథోడ్ రమేష్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల పాలన.. పూర్తిగా విఫలం

- **సంస్థాన్ నారాయణపురంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం**
- **మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం, ప్రజాస్ఫూర్తి: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో వైఫల్యాలను నిరసిస్తూ సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు చౌరస్తాలో బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు అన్ని వర్గాల ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతులకు రైతు భరోసా, మహిళలకు మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి వంటి హామీలు అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్.. వెయ్యి రోజులు గడుస్తున్నా వాటిని నెరవేర్చకపోవడం ఆ పార్టీ నిబద్ధతకు నిదర్శనమని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నాయకులు ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నర్సింహ, జిల్లా నాయకుడు జక్కిడి ధన్వంత్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్‌రెడ్డి, నాయకులు అందోజు శంకరాచారి, సుర్వి యాదయ్య, అంతటి భాగ్యమ్మ, పానుగోతు పాండురంగాచారి, నలపరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ప్రశ్నించే గొంతును నొక్కేయడం ప్రజాస్వామ్యానికే అవమానం

* **బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డుకోవడం హేయమైన చర్య**



ప్రజాస్ఫూర్తి, షాద్నగర్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రానివ్వకుండా పోలీసులతో అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి షాద్‌నగర్ ఎంపీడీఓ కార్యాలయంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలు ఎన్నుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రశ్నించే ప్రతిపక్ష గొంతును నొక్కేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం ద్వారా బలమైన పునాది వేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతులను ఎన్ని విధాలుగా అడ్డుకున్నా బీఆర్ఎస్ వెనక్కి తగ్గదని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు.

# అసెంబ్లీ గేట్లు మూసేస్తారా? .. జనగామలో రాజకీయ వేడి!

* **ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను లోపలికి అనుమతించడం లేదని కార్యకర్తల ఆందోళన.. అరెస్టులతో ఉద్రిక్తత**



జనగామ, ప్రజాస్ఫూర్తి : అసెంబ్లీ సమావేశాలకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను లోపలికి అనుమతించడం లేదని ఆరోపిస్తూ జనగామ జిల్లా కేంద్రంలో కార్యకర్తలు నిరసనకు దిగారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆందోళన చేపట్టడంతో జిల్లా కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నిరసన చేస్తున్న కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# మద్యం షాప్ యజమానులు మైనర్లకు మద్యాన్ని విక్రయించరాదు

* **మంచిర్యాల ఏ.సి.పి ఆర్ ప్రకాష్**



ప్రజాస్ఫూర్తి , జన్నారం: మంచిర్యాల ఏ.సీ.పి ఆర్ ప్రకాష్ , లక్షట్ పేట సిఐ రమణమూర్తి లక్సెట్టిపేట్ మరియు సంబంధిత ఎస్ఐ ల ఆధ్వర్యంలో మద్యం దుకాణదారులు,లైసెన్సుదారులతో జన్నారం మండల కేంద్రంలో సోమవారం రోజున సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం విక్రయాల విషయంలో తప్పనిసరిగా పాటించాల్సిన నియమ నిబంధనలపై పలు కీలక సూచనలు చేశారు.ఇందులో భాగంగా మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం విక్రయించరాదని, వయస్సుపై అనుమానం ఉన్న సందర్భంలో వయస్సు ధృవీకరించిన తర్వాత మాత్రమే మద్యం విక్రయించాలని సూచించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి లిక్కర్ షాప్‌లను తప్పనిసరిగా మూసివేయాలని, నిర్ణీత సమయం దాటిన తర్వాత ఎలాంటి మద్యం విక్రయాలు చేయరాదని స్పష్టం చేశారు. ఒకే వ్యక్తికి అధిక పరిమాణంలో మద్యం విక్రయించకుండా, అనుమానాస్పదంగా పెద్ద మొత్తంలో మద్యం కొనుగోలు చేసే వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ప్రతి మద్యం దుకాణాలలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి, అవి నిరంతరం పనిచేసేలా చూడాలని, సీసీటీవీ ఫుటేజ్‌ను నిబంధనల ప్రకారం భద్రపరచాలని సూచించారు. మద్యం దుకాణాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, గొడవలు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావులేకుండా చూడాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఎసిపి ఆర్ ప్రకాష్ లక్షట్ పేట సిఐ డి రమణమూర్తి, లక్షట్ పేట దండేపల్లి జన్నారం ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన నూతన సబ్ కలెక్టర్



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): కాటారం నూతన సబ్ కలెక్టర్‌గా నియమితులైన సౌరబ్ శర్మ సోమవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు మొక్కను అందజేశారు. శనివారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా కలెక్టర్‌ను కలిసిన సబ్ కలెక్టర్.. కాటారం డివిజన్‌లో పాలనాపరమైన అంశాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు. నూతన సబ్ కలెక్టర్‌కు కలెక్టర్ రాహుల్ శర్మ శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్‌లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, ప్రజలకు అందుబాటులో ఉండేలా పాలన కొనసాగించాలని సూచించారు.

# సర్ ఇయరింగ్ ప్రక్రియను పరిశీలించిన తహసిల్దార్



ప్రజాస్ఫూర్తి , జన్నారం : ఓటర్ నమోదు సవరణలో భాగంగా పొనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న సర్ ఇయరింగ్ ప్రక్రియను సోమవారం తహసిల్దార్ బక్కయ్య పరిశీలించారు. సర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్నవారు,ప్రభుత్వం తెలిపిన పత్రాలను అందచేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు ను గుర్తించి వారి ఓటు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్, ఉప సర్పంచ్ అప్పాల జలపతి, ఆర్ ఐ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం చివరి సోమవారం మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ దంపతుల ప్రత్యేక పూజలు



ప్రజాస్ఫూర్తి , షాద్ నగర్ : శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా షాద్‌నగర్‌లోని కిషన్‌నగర్ శ్రీ జగద్గురు పంచాచార్య వీరశైవ ఆగమ పాఠశాల, వేద పాఠశాల వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, ఆయన సతీమణి శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి అభిషేకం, సహస్ర బిల్వార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.

# ప్రతిష్ఠాత్మక రిజర్వాయర్ లక్ష్మీదేవి పల్లికు ప్రాణం పోస్తే విమర్శలా..

* **ప్రజలకు అనుమానాలు ఉంటే చెప్తాం.. ప్రజా సంఘాల ముసుగులో ప్రతిపక్షంగా ఉన్న మీకు కాదు..**



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : నియోజకవర్గ రైతులకు ఎంతో ప్రతిష్టాత్మకమైన లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టును పదేళ్లు గత ప్రభుత్వం విస్మరించింది.. ప్రజా సంఘాలు, పౌర హక్కుల సంఘాల నాయకుల్లో అప్పుడు ఒక్కరు కూడా ప్రశ్నించలేదు.. ఎప్పుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్తశుద్ధితో పనిచేసే రిజర్వాయర్ కు ఒక రూపం కల్పిస్తే ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు..? ఇంతకు వీళ్ళు ప్రజా, పౌర హక్కుల నాయకులేనా..? లేక బీఆర్ఎస్ వర్గంలో పనిచేస్తున్నారా..? సమాధానం చెప్పాలంటూ గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ పి.రఘు మీడియా ముఖంగా నిలదీశారు. షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, జిల్లా నాయకులు ఎండీ ఇబ్రహీం, యువజన కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఖదీర్, యువ నాయకులు షర్ఫుద్దీన్, గంగా తదితర నాయకులతో కలిసి సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నీటి విషయంలో ప్రజా, విద్యార్థి సంఘాలు, పౌర హక్కుల సంఘాల నాయకులు స్పష్టత కోరుతున్నట్లు లేదని, ఇలాంటి సంబంధం లేకుండా లేని అంశాన్ని పుట్టించి ప్రభుత్వాన్ని బెదిరిస్తున్నట్లుగా ఉందని అన్నారు. గత పాలకులు లక్ష్మీదేవి పల్లి విషయంలో నిర్లక్ష్యం కనబరిస్తే పట్టించుకోని నాయకులు ఇప్పుడు సంబంధం లేని విషయాన్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారని? ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదాని డాటా సెంటర్ కోసం నీటిని కేటాయిస్తున్నట్లు ప్రజాసంఘాల వద్ద ఇలాంటి ఆధారాలు ఉన్నాయని నిలదీశారు. పిల్ల పుట్టకముందే కుల్ల కుట్టిపెట్టినట్టు ప్రజా సంఘాల తీరు ఉందని మండిపడ్డారు. గత ప్రభుత్వం రిజర్వాయర్ విషయంలో విఫలం అయింది అని చెప్పడం కూడా తప్పేనా? అని ప్రశ్నించారు. గతంలో కుర్చీ వేసుకొని ప్రాజెక్టును పూర్తి చేస్తానని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించినా తట్టెడు మట్టి కూడా ఎత్తలేదని గుర్తు చేశారు. కానీ ఆనాడు ప్రశ్నిస్తే అరెస్టులు చేసే సంప్రదాయం ఉండడంతో భయపడి సంఘాల నాయకులు వెనక్కి తగ్గారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛను ఉపయోగించుకొని ప్రశ్నించడం మొదలు పెట్టారని రఘు ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎన్నికలకు ముందు రిజర్వాయర్ కోసం పోరాడటమే కాకుండా ఎన్నికలు అయ్యాక కూడా నేరుగా ముఖ్యమంత్రిని కలిసి చిత్తశుద్ధితో పనిచేసే ఈరోజు ప్రాజెక్టు భూసేకరణ కోసం సుమారు 600 కోట్ల వరకు కేటాయింపులు చేసేలా కృషి చేశారని గుర్తు చేశారు. ఒకవైపు ప్రజలు రిజర్వాయర్ వస్తుందని సంతోష పడుతుంటే, సంఘాల నాయకులు వేలు పెట్టే అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని విమర్శించారు. డిపిఆర్ బయట పెట్టమనడం, ఈ రిజర్వాయర్ కు ఎలాంటి సంబంధం లేని "డిండి ప్రాజెక్టు" గురించి మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన డిండి ప్రాజెక్టు, నల్గొండకు తరులుతుంటే షాద్ నగర్ ఎమ్మెల్యే కు సంబంధం ఏమిటి? అని ప్రశ్నించారు. అది జాతీయ సమస్య అని కూడా తెలియకపోవడం విచిత్రంగా ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రశ్నించిన పాత్రికేయులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు, కేసులు పెట్టిన ఘటనలు ఉన్నాయని, ఆ భయంతోనే అప్పుడు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడటం లేదని ఎద్దేవా చేశారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు సంబంధించి పది టీఎంసీల నీటిని 2.8 టీఎంసీలకు కుదించిన ఘనకార్యం గత ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నారు. భూ సేకరణ అనంతరం నీటిని ఎక్కడి నుంచి తరలించాలి అనేదానిపై ప్రభుత్వానికి స్పష్టత ఉందని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : చుంచుపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ మాటలతోటి గారడీ చేస్తూ మోసం చేయటానికి నిరసిస్తూ ప్రజావాణిలో బీఆర్ఎస్ నాయకులు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి దాదాపు వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయటం లేదని ,ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు హామీల అమలుపై కాలయాపన చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు . అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాధావత్ శాంతి, జిల్లా పార్టీ నాయకులు సంకుబాపన అనుదీప్, సీనియర్ నాయకులు రంగరాజు రాజేష్, బొమ్మిడి శ్రీకాంత్, సర్పంచ్ శ్రీకాంత్ నాయక్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, మాజీ సర్పంచ్ మోతి, మాజీ ఉప సర్పంచ్ దుర్గేష్, కొప్పురి నవతన్ తదితరులు పాల్గొన్నారు .

# పులిగిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అరుదైన గౌరవం




హైదరాబాద్,ప్రజాస్ఫూర్తి : పులిగిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అరుదైన గౌరవం లభించింది. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని 7 రీజియన్లు కలిసి శోభా గార్డెన్స్, బోయిన్పల్లి,సికింద్రాబాద్ లో "గురు వందనం టీచర్స్ హానరింగ్ ప్రోగ్రామ్" ను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న 200 మంది ఉపాధ్యాయులకు అవార్డులు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా గరికపాటి నరసింహారావు రావు,మాజీ ఐ పి ఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులిగిల్ల ప్రధానోపాధ్యాయురాలు మొకరాల మాధవి కి. కుంభం రూప కి లయన్స్ క్లబ్ ప్రగతి తరపున ప్రత్యేక అవార్డులు లభించడం జిల్లాకే గర్వకారణంగా నిలిచిందన్నారు.వారి విద్యారంగంలోని అంకితభావాన్ని, క్రమశిక్షణను, విద్యార్థుల పట్ల చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను గుర్తించి లయన్స్ క్లబ్ ప్రగతి అధ్యక్షులు లయన్ చిల్లా రాజశేఖర్ రెడ్డి వారి పేర్లను ప్రత్యేకంగా ప్రతిపాదించి ఈ సన్మానం అందేలా కృషి చేశారు.ఈ సందర్భంగా లయన్ చిల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ "గురువు లేని విద్య లేదు, గురువును గౌరవించని సమాజం - ఎదగదన్నారు. పులిగిల్ల ప్రాంతం నుండి ఇలాంటి ఉత్తమ ఉపాధ్యాయులను రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రామ్ రెడ్డి అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులను అభినందించారు. ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని, సమాజ నిర్మాణంలో వారి పాత్ర మరువలేనిదని ఆయన కొనియాడారు.అవార్డులు అందుకున్న మొకరాల మాధవి, కుంభం రూప , తమకు ఈ గౌరవం కల్పించిన లయన్స్ క్లబ్ ప్రగతికి, లయన్ చిల్లా రాజశేఖర్ రెడ్డి కి వాకిటి రామ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులలో నూతన ఉత్తేజాన్ని నింపింది.

# ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలుకు బీఆర్ఎస్ పోరు

* **ప్రజావాణిలో వినతిపత్రాల సమర్పణ**
* **హామీలు అమలయ్యే వరకు పోరాటం ఆగదు :**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన నివసిస్తూ మండల కేంద్రమైన గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణిలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో సరోజ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అబద్ధపు హామీలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, వెయ్యి రోజుల పాలనలో ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. రైతులు రైతు భరోసా కోసం, నిరుద్యోగ యువత నిరుద్యోగ భృతి కోసం, మహిళలు మహాలక్ష్మి పథకం అమలు కోసం ప్రత్యేక వినతిపత్రాలను ప్రజావాణిలో అందజేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేంత వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, పిఎసిఎస్ చైర్మన్ వీరం రెడ్డి చంబిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, కీత రామారావు, సర్పంచులు బోధ సైదిరెడ్డి, బచ్చలకూరి శీను, మాలోతు సుధాకర్, సుధా నాగరాజు, మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న కర్నాటి నాగిరెడ్డి, మేళ్లచెరువు వెంకటరమణ, వెంకట్‌రెడ్డి, గాలి రామకృష్ణ, మన్సూర్ అలీ, పెండెం వీరయ్య, పెండెం ధనయ్యగౌడ్, పిడమర్తి అంజి, కానుగు నగేష్, పెండెం సుందరయ్య, పెండెం వినోద్, పెండెం వెంకటరమణ, ప్రధాని సైదులు, ధరావత్ నారాయణ, మామిడి వెంకటేశ్వర్లు, అత్తి మధు, గుగులోతు రాంబాబు, తెలపాటి నరేష్, కేశగాని నాగయ్య, దొంతగాని రాంబాబు, బెక్కం విజయ్‌కుమార్, జయరాజు, గుండెపంగి శీను, ఏవీ రెడ్డి పిట్ట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించి నివేదిక సమర్పించాలి

* **జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్**



ప్రజాస్ఫూర్తి , నల్లగొండ : మండల ప్రత్యేక అధికారులు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతివారం మండలంలో సమీక్షించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు .ఆ నివేదిక ఆధారంగా ప్రతి శుక్రవారం సమీక్షించడం జరుగుతుందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారంజిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు .ఈ సోమవారం సుమారు( 88) మంది దరఖాస్తుదారులు వారి సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు, అధికారులకు విజ్ఞాపనలు అందజేశారు. ఈ దరఖాస్తులలో వ్యక్తిగత సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. అంతేకాక ఉద్యోగ, ఉపాధి, తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు కూడా ఉన్నాయి.ఫిర్యాదులను స్వీకరించిన తర్వాత జిల్లా కలెక్టర్ ఎప్పటిలాగే జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) లో భాగంగా నోటీసులు జారీ చేసిన ఓటర్లకు సంబంధించి నిర్వహిస్తున్న విచారణ పురోగతిని పెంచాలన్నారు. జారీచేసిన ప్రతి నోటీసును ఏ ఈ ఆర్ ఓ లు విచారణ నిర్వహించాలని, ఓటరు సమర్పించిన ధృవపత్రాలను పరిశీలించి విచారణ అనంతరం బిఎల్ఓ ,సూపర్వైజర్ల ద్వారా అప్లోడ్ చేయించాలని చెప్పారు.టి బి ముక్త్ భారత్ అభియాన్ కింద జిల్లాలో టీబిని నిర్మూలించడంలో భాగంగా తక్షణమే జిల్లా, మండల స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ ను ఆదేశించారు. టీబిని నివారించేందుకు తీసుకునే చర్యలపై ప్రతి మండలంలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, జిల్లాలో ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు 1368 మంది టీబి వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగిందని, టీబిని పూర్తిగా తగ్గించడంలో భాగంగా తీసుకోబోయే చర్యలపై ముందుగా ప్రాథమిక స్థాయి సమావేశాలు నిర్వహించాలని చెప్పారు.. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, జిల్లా అధికారులు ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

# అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ

గరిడేపల్లి , ప్రజాస్ఫూర్తి : మండల కేంద్రమైన గరిడేపల్లి లో మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ సర్పంచ్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి బోనాలు పండుగ భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా డప్పు వాయిద్యాలతో పప్పు ఫలహారాలు కొబ్బరికాయలు కొట్టి కోళ్లు యాటలతో అమ్మవారికి బోనాలు చెల్లించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు నెంబర్ కుక్కునూరు సైదులు మేకపోతుల అఖిల్ గొట్టాల ఆంజనేయులు బైండ్ల నాగరాజు బండ పుల్లారెడ్డి పగిళ్ల అంజయ్య భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# కేటీఆర్ పై పోలీసుల తీరు సరికాదు

* **మహిళా ఎమ్మెల్యేల చీరలు లాగడం దుర్మార్గం**
* **పోలీసుల తీరుపై మండిపడ్డ పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణం వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై మరియు మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు ప్రవర్తించిన తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. మహిళా ప్రజాప్రతినిధులని కూడా చూడకుండా వారిపై చేయి చేసుకోవడం, దురుసుగా ప్రవర్తించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు వాహనంలోకి బలవంతంగా ఎక్కించే క్రమంలో జుట్టు పట్టుకుని లాగడంపై మరియు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అసెంబ్లీ ప్రాంగణంలోకి వెళ్తుండగా పోలీసులు అడ్డుకుని, ఆమె చీర లాగి అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనతో మహిళా ఎమ్మెల్యేలు తీవ్ర మనస్తాపానికి గురైన అసెంబ్లీ ముందే కంటతడి పెట్టుకున్నారని అంతే కాకుండ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పై, ఎమ్మెల్యే డా.సంజయ్ మరియు ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు,యాదవ రెడ్డి తదితరులపై పోలీసుల దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. ప్రజల తరఫున గొంతు వినిపించడానికి ఎమ్మెల్యేల,ఎమ్మెల్సీల పట్ల ఇంత క్రూరంగా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యంలో ఇది చీకటి రోజని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.

# బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు అందుకున్న సాదు రాజేందర్



ప్రజాస్ఫూర్తి , జన్నారం : జన్నారం పట్టణానికి చెందిన సాధు రాజేందర్ ఇంపాక్ట్ క్లబ్ ట్రైన్ ది ట్రైనర్ వర్క్‌షాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు అందుకున్నారు. ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ రీజన్ 19 నిర్మల్ అధ్యక్షులు లక్ష్మణ్ వాడేకర్ ఆధ్వర్యంలో ట్రైన్ ది ట్రైనర్ వర్క్‌షాప్ 2.0 బ్యాచ్ 290 రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.జాతీయ స్థాయి ట్రైనర్స్,కోచెస్ మరియు స్పీకర్స్ గా ఉదయ భాస్కర్,ఐసీఐ జేవీపీ రవికుమార్, హెడ్ బోర్డు మెంబర్ శ్యామ్ రాథోడ్, కోచ్ రామచంద్రుడు,మమత తదితరులు పాల్గొని శిక్షణార్థులకు విలువైన మార్గదర్శకత్వం అందించారు.ఇంపాక్ట్ ట్రైనర్స్ కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఈ రెండు రోజుల వర్క్ షాప్ లో రాజేందర్ సాధు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సర్టిఫైడ్ ట్రైనర్ గా గుర్తింపు పొందడంతో పాటు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు ను కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను నిర్వాహకులు,మెంటర్స్, కోచెస్ ప్రత్యేకంగా అభినందించారు. ఆయన ప్రదర్శించిన ప్రతిభ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు , శిక్షణ పట్ల చూపిన అంకితభావాన్ని పలువురు ప్రశంసించారు.ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ,రాబోయే రోజుల్లో తాను మరింత సమర్థవంతమైన ట్రైనర్ గా, స్పీకర్ గా ఎదిగి యువతకు , సమాజానికి తన వంతు బాధ్యతలను నిర్వర్తించడమే తన ప్రధాన ఆశయమని తెలిపారు. యువతలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు తన సేవలను అందిస్తానని పేర్కొన్నారు.

# డీజేలకు నో పర్మిషన్.. వినాయక ఉత్సవాల్లోనూ డీజేలు పెట్టొద్దు

* **డీజే యజమానులకు గరిడేపల్లి ఎస్సై బత్తిని శ్రీకాంత్ గౌడ్ కౌన్సెలింగ్**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు డీజేలకు అనుమతులు ఇవ్వబోమని గరిడేపల్లి ఎస్సై బత్తిని శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు. గరిడేపల్లి మండలంలోని డీజే యజమానులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, అధిక శబ్దంతో డీజేలు నిర్వహించడం వల్ల వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి అధిక శబ్దం ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందన్నారు.పెళ్లిళ్లు, శుభకార్యాలు, వివిధ సామాజిక కార్యక్రమాలు, ఊరేగింపులు తదితర కార్యక్రమాల్లో డీజేలు ఏర్పాటు చేయరాదని ఎస్సై సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే సంబంధిత డీజే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వచ్చే వినాయక చవితి ఉత్సవాల్లోనూ డీజేలకు అనుమతి లేదని ఎస్సై స్పష్టం చేశారు. వినాయక ఉత్సవాల పేరుతో అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేస్తే నిర్వాహకులు, డీజే యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజల ఆరోగ్యం, ప్రశాంత వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై బత్తిని శ్రీకాంత్ గౌడ్ కోరారు. శబ్ద కాలుష్యానికి సంబంధించిన నిబంధనలను ఉల్లంఘిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు.

# MOVIE TIME




## టాక్సిక్‌కు దెబ్బ మీద దెబ్బ!

యశ్ హీరోగా తెరకెక్కిన 'టాక్సిక్' భారీ నష్టాలను మూటగట్టుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ చిత్రానికి ఓటీటీ డీల్ విషయంలోనూ మేకర్స్‌కు మరో షాక్ తగిలినట్లు ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్ హంగామా కథనం ప్రకారం.. 'టాక్సిక్' డిజిటల్ హక్కుల కోసం ఓ ప్రముఖ ఓటీటీ సంస్థ తొలుత రూ.150 కోట్లు ఆఫర్ చేసిందట. మేకర్స్ రూ.200 కోట్లకుపైగా డిమాండ్ చేసినట్లు సమాచారం. థియేటర్లలో సినిమా భారీ విజయం సాధిస్తుందని, దీంతో ఓటీటీ ధర మరింత పెరుగుతుందని యశ్ భా-వించినట్లు కథనంలో పేర్కొంది. అయితే సినిమా ఫలితం అంచనాలకు భిన్నంగా ఉండటంతో ప్రస్తుతం అన్ని భాషల డిజిటల్ హక్కులకు రూ.30 కోట్ల వరకు మాత్రమే ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. వీటిలో అత్యధికంగా జీ5 నుంచి ఆఫర్ వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఓటీటీ విడుదల కోసం సినిమాకు కొత్త ఎడిట్ చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు ప్రచారం జరుగు-తోంది. తద్వారా డిజిటల్ రైట్స్‌కు మెరుగైన ధర దక్కుతుందని ఆశిస్తు-న్నట్లు తెలుస్తోంది. కేజీఎఫ్ తర్వాత దాదాపు రెండేళ్లకు యశ్ నటించిన సినిమా కావడంతో 'టాక్సిక్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే విడుదలైన తొలిరోజు నుంచే సినిమాపై విమర్శలు రావడంతో బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో స్పందన దక్కలేదు. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కియారా అద్వానీ, రుక్మిణీ వసంత్, తారా సుతారియా, నయన-తార కీలక పాత్రల్లో నటించారు.



## శ్రీవిష్ణుకు జోడీగా ఆషికా

వరుస అవకాశాలతో దూసుకెళ్తున్న ఆషికా రంగనాథ్‌కు మరో లక్కీ ఛాన్స్ దక్కింది. శ్రీవిష్ణు సరసన ఆమె కథానాయికగా నటించ-నున్నది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ప్రొడక్షన్ నంబర్ 39కు 'అనగనగా' ఫేమ్ సన్నీ సంజయ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ముహూర్తంతో సినిమా షూటింగ్ మొదలైంది. ఆషికా కూడా పాల్గొన్నది. నేటి యువత భావోద్వేగాలు, సమస్యల నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. నాగవంశీ సమర్పణలో హారికా సూర్యదేవర నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీవిష్ణుకు ప్రేమికురాలిగా ఆషికా కనిపించనున్నది. ఇప్పటికే అమిగోస్, నా సామిరంగ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఆమె.. తాజాగా 'సర్దార్ 2'లోనూ సందడి చేసింది. వరుసగా క్రేజీ ప్రాజెక్టులు దక్కించుకుంటూ టాలీవుడ్‌లో తన జోరు కొనసాగిస్తోంది.



## రామాయణలో సాన్యా మల్హోత్రా?

నితేశ్ తివారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'రామాయణ'లో బాలీవుడ్ నటి సాన్యా మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాలో ఆమె అహల్య పాత్రను పోషించనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇప్పటి వరకు చిత్రబృందం అఫీషియల్‌గా ప్రకటించలేదు. రామాయణంలో అహల్య పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. గౌతమ మహర్షి శాపంతో రాయిగా మారిన ఆమెకు శ్రీరాముడి పాదస్పర్శతో విముక్తి లభించే ఘట్టం కథలో కీలకంగా ఉంటుంది. దీంతో సాన్యా ఈ పాత్రలో ఎలా కనిపించనుందనే ఆసక్తి నెలకొంది. నితేశ్ తివారి-సాన్యా కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'దంగల్' భారీ విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత బదాయి హో, ఫొటోగ్రాఫ్, కథల్, జవాన్ వంటి చిత్రాలతో సాన్యా మంచి గుర్తింపు తెచ్చుకుంది. రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా, యశ్ రావణుడిగా నటిస్తున్న 'రామాయణ' పార్ట్-1 నవంబర్ 8న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.



## జాన్వీ.. ఆచితూచి

సౌత్ సినిమాల విషయంలో బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అల్లు అర్జున్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'రాకా'లో కీలకపాత్రలో నటించనున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. అయితే, ఇప్పటి వరకు చిత్రబృందం అధికారికంగా ప్రకటించలేదు. ఈ సినిమా మినహా దక్షిణాదిలో కొత్త ప్రాజెక్టులేవీ ఒప్పుకోలేదని తెలుస్తోంది. ఇటీవల 'పెద్ది'లో తన పాత్రపై జాన్వీ కొంత అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. దీంతో ఇకపై కేవలం గ్లామర్‌కు పరిమితం కాకుండా నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలకే ఓకే చెప్పాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. 'దేవర', 'పెద్ది'తో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఆమె.. ప్రస్తుతం హిందీ చిత్రాలపై దృష్టిపెడుతూ, మంచి పాత్రల కోసం ఎదురుచూస్తున్నట్లు సమాచారం. 'రాకా'లో ఆమె నటిస్తున్నదా లేదా అనే దానిపై మేకర్స్ స్పష్టత ఇస్తేనే జాన్వీ తదుపరి సౌత్ అడుగు ఏమిటన్నది తేలనుంది.



## రణబలి టీజర్‌కు ముహూర్తం ఫిక్స్!

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా తొలుత సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అక్టోబర్ 16కు వాయిదా పడింది. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్స్ షురూ చేసింది. ఇందులో భాగంగా 'రణబలి' టీజర్‌ను సెప్టెంబర్ 9న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రత్యేకంగా రూపొందించిన వీడియో ద్వారా వెల్లడించింది. ఈ బుధవారం టీజర్‌తో సినిమా నేపథ్యం, కథా ప్రపంచంపై మరింత క్లారిటీ రానుంది. 19వ శతాబ్దం నేపథ్యంలో సాగే ఈ చిత్రకథ బ్రిటీష్‌పాలన కాలం (1854–1878)లో జరిగిన చారిత్రక ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. ఈ సినిమాను టీ-సిరీస్ సమర్పిస్తోంది. అజయ్-అతుల్ ద్వయం సంగీతం అందిస్తోంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.